


ఈ వీడియో లో మనం బట్టను కట్ చెయ్యడం రెండు ముక్కలను కలిపి ఎలా కుట్టడం
చివర్లకు ఫినింషింగ్ ఎలా ఇవ్వడమో నేర్చుకుందాము



దాని కొరకు మనకు 20 అంగుళాల పొడుగు , 8 అంగుళాల కొలతలతో జత బట్ట , కోవడానికి టేప్, స్కేల్ ..నీళ్ళతో కడిగేయగలిగే మార్కర్,గుండుసూదులు , ఒక కత్తెర కావాలి.

మనమ దీన్ని మొదలు పెట్టె ముందు ఏదైనా ఒక బట్ట పొడుగు , పెడల్పు ఎలా ఉంటుందో తెలుసు కోవాలి , దాన్ని ఈజీ గా తెలుసుకోడానికి ఒక పద్ధతి ఉంది.







మడిచిన ఒక బట్ట ముక్కను తీసుకొని దాన్ని చదునుగా పరచండి , మెల్లగా దాన్ని సాగదీయ్యండి . బట్ట సాగకపోతే , అది పొడుగు , బట్ట కాస్త సాగితే అది పెడల్పు.

ఇప్పుడు మీరు బట్టను మార్క్ చెయ్యడానికి రడీ.

ఇప్పుడు మీరు పై బాగం పైకి వచ్చేలా బట్టను రెండు గా మడవండి ..దాని పొడవు 10 అంగుళాలు ఉండేలా,కొలిచి A పాయింట్ మార్క్ చెయ్యండి , పెడల్పు 8 అంగుళాలు కొలిచి B పాయింట్ మార్క్ చేయండి , A పాయింట్ పెడల్పు నుంచి 8 అంగుళాలు ఉండేలా కొలిచి C పాయింట్ కి సర్థుబాటు చేయండి ..A పాయింట్ పెడల్పు నుంచి 8 అంగుళాలు ఉండేలా కొలిచి C పాయింట్ సర్థుబాటు చెయ్యండి .



ఇప్పుడు మార్కర్ మరియు స్కేల్ తీసుకొని ఆ రెండు పాయింట్లను గీతాలతో కలపండి , ఒక 10/8 చతురస్రం లా చెయ్యండి.

బట్టను కలిపి ఉంచకుండా మీరు మార్క్స్ చేసిన లైన్స్ లోపల గుండు సూదులు పెట్టండి ..ఇది అంచులు కలిసి ఉండేలా చేస్తుంది ..మీరు కట్ చేసే ముందు అది చెయ్యండి.

ఇప్పుడు అదనపు బట్టను మార్క్ చేసిన లైన్స్ పైనా కట్ చెయ్యండి ..కట్ చెయ్యడం పూర్తి కాగానే ..గుండు సూదులను తీసేయండి..మీ దగ్గర ఇప్పుడు ఒకే సైజ్ లో ఉన్న రెండు బట్ట ముక్కలు ఉన్నాయి మీ బట్టను తిరగేయ్యండి

ఒకేలా ఉండే వైపు ని కలపండి వాటికి పక్కగా గుండుసూదులు పెట్టండి ..ఇప్పుడు మీరు రెండు ముక్కలు కుట్టడానికి సిద్ధంగా ఉన్నారు




బట్టముక్కలను ప్రెషర్ ఫుట్ కింద పెట్టండి , బట్ట చివరను నీడిల్ ప్లేట్ పై ఉన్న ½ అంగుళం మార్కింగ్ దగ్గరకు పెట్టుకోండి ..ప్రెషర్ ఫుట్ కిందకు దించండి

స్టిచ్ పేటన్ నాబ్ A ఉండేలా చూసుకోండి ..తరువాత స్టిచ్ లెంగ్త్ 2, 3 మధ్య లో సెట్ చెయ్యండి.కొన్ని కుట్లు ముందుకు వెయ్యడం ప్రారంభించండి , రివర్స్ స్టిచ్ సెలక్టర్ ప్రెస్ చేసి వెనక్కు కుట్లు పైకి తెచ్చి లాక్ చెయ్యండి

రివర్స్ స్టిచ్ సెలక్టర్ రిలీజ్ చేసి అలా పొడుగు కిందవరకు కుడుతూ వెళ్ళండి , బ్యాలన్స్ వీల్ చేతో మీ వైపు తిప్పి నీడిల్ దించండి , రివర్స్ స్టిచ్ బటన్ ప్రెస్ చేసి కొన్ని రివర్స్ కుట్లు వెయ్యండి ..బటన్ రిలీజ్ చేసి చివరి వరకు కుట్టడం కొనసాగించండి ..కుట్లు లాక్ చెయ్యండి ..

అలా చెయ్యడం పూర్తి అవ్వగానే ప్రెషర్ ఫుట్ పైకి తియ్యండి .త్రేడ్ కట్టర్ తో దారం కట్ చెయ్యండి .




రెండు ముక్కలను కలిపి కుట్టిన తరువాత బట్టల అంచులను జిగ్ జాగ్ స్టిచ్ ఉపయోగించి ఫినిష్ చేయాల్సి ఉంటుంది ,

దాన్ని చేసేందుకు స్టిచ్ పేటన్ సెలక్టర్ ను B కి  Cకి మధ్యలో సెట్ చెయ్యండి ..స్టిచ్ లెంగ్త్ సెలక్టర్ ను 1 లో పెట్టండి

బట్ట చివర్ల ను సరిగ్గా ఫుట్ గ్రూవ్ కి సరిగ్గా కుడివైపు



బ్యాలన్స్ వీల్ చేత్తో మీ వైపు తిప్పి , సూది బట్టకు బయటకు ఎలా వెళ్తుందో చూడండి ..తరువాత దాన్ని బట్ట లోకి  దించండి , అది సరిగ్గా ఉన్నట్టు అయితే కుట్టడం కొనసాగించండి

బట్టచివరి వరకు చేరగానే ప్రెషర్ ఫుట్ పైకి తియ్యండి ..బట్టను తీసి అదనపు దారాన్ని కట్ చెయ్యండి , రెండు ముక్కలను ఎలా కట్ చేసి కుట్టాలో జిగ్ జగ్ కుట్టు ని ఉపయోగించి వాటి అంచులు ఎలా ఫినిష్ చెయ్యాలో మీకు ఇప్పుడు తెలుసు.

పూర్తి చేసిన బట్ట ముక్క నీట్ గా వచ్చేవరకు ఈ రెండు పద్ధతులు ప్రాక్టీస్ చెయ్యండి , మీ క్రియేషన్ అందంగా వచ్చేవరకు ఇది చాలా సార్లు చెయ్యాలి !